ప్రజాశక్తి

బుధవారం 29 మార్చి 2023 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల



ఎల్‌బి గంగాధర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

లౌకికతత్వ పునాదులు

నాశనం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- ఎల్‌బిజికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'మోడీ ప్రభుత్వం దేశంలో లౌకికతత్వ పునాదులను నాశనం చేస్తోంది. ఆ పునాదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఇందుకోసం ప్రజలను సమీకరించి విస్తృతంగా పోరాటాలు నిర్వహించడమే ఎల్‌బిజికి ఇచ్చే ఘనమైన నివాళి' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం ఒంగోలు సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన మంగళవారం జరిగింది. జిల్లా కమిటీ అనంతరం ఎల్‌బి.గంగాధర్‌రావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎల్‌బిజి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, వై.సిద్దయ్య పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్‌బి గంగాధర్‌రావు విద్యార్థి ఉద్యమదశ నుంచి వచ్చారన్నారు. ఆయన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్‌బ్యూరో సభ్యులుగా పనిచేస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నా రని, ఆ సమయంలోనే నల్లమల అడవులలో రహస్య జీవితాన్ని గడుపుతూ పార్టీ ఉద్యమాన్ని నిర్మించేందుకు కృషి చేశారన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై బలమైన ఉద్యమాన్ని నిర్మించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, ఎం.రమేష్, డి.సోమయ్య, వెల్లంపల్లి ఆంజనేయులు, ఊసా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాలకపక్షంలో

కొలిక్కిరాని అసంతృప్తులు

- సిఎం పర్యటనలోనే కొండపిలో ఓ గ్రూపు దూరం
- ఎమ్మెల్యేలు ఏదో రూపంలో అసంతృప్తితోనే..



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు టిటిడి ఇఒపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై వెంటనే టిడిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి వివరణ ఇవ్వాల్సి వచ్చింది. ఇక్కడ టిటిడి అధికారులపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన తన అసంతృప్తిని వ్యక్తపరిచేందుకు ఎంచుకున్న మార్గంగా విశ్లేషిస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఆయనపై ద్వితీయశ్రేణి గ్రూపు వ్యవహరిస్తోన్న తీరు ఆయన్ను చాలా కాలంగా బాధిస్తోంది. అక్కడ నాయకత్వ సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యనేతలు విఫలమయ్యారనే చర్చ సాగుతోంది.

కొండపి నియోజకవర్గంలో సిఎం పర్యటన జరిగింది. ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తల్లి మరణించగా ఆమెకు నివాళులర్పించేందుకు సిఎం జగన్ వచ్చారు. ఆయన పర్యటనకు ముఖ్యనేతలు అందరూ దూరంగా ఉన్నారు. వీరంతా పార్టీ నేత బాలినేని అనుచర గణంగా చాలా మంది ఉన్నారు. ఇక్కడా రెండు గ్రూపులుగా చీలిపోయారు. మండలస్థాయి ప్రజా ప్రతినిధులు, ఇతర పదవుల్లో ఉన్న నేతలు అందరూ దూరంగా ఉన్నారు. సిఎం జగన్ వచ్చినా వారంతా దూరంగా ఉన్నారంటే ఎంత అసంతృప్తి ఉందో చెప్పాల్సిన పనిలేదు. ఇక్కడా నాయకత్వ వైఫల్యాలు స్పష్టంగా ఉన్నాయి. నివాళులు అర్పించే కార్యక్రమానికి వివాదాలను దూరం పెట్టి అందరూ కలిసి ఉంటారనే చర్చ సాగినా అందుకు భిన్నంగానే జరిగింది. ఇన్‌ఛార్జి అశోక్‌బాబుకు వ్యతిరేక వర్గం అందరూ సిఎం పర్యటనకే దూరంగా ఉన్నారు. ఇది పార్టీలో చర్చకు దారితీసింది.

ఇలా అనేక చోట్ల పాలకపక్షంలో అసంతృప్తులు ఇంకా కొలిక్కిరాలేదు. ఏదో రూపంలో పొడచూపుతూనే ఉన్నాయి. మండల స్థాయి నుంచి ఎమ్మెల్యేల వరకూ పలు నియోజకవర్గాల్లో అసంతృప్తులు కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల్లో గ్రూపులుగా విడిపోయి వ్యవహారాలు సాగిస్తున్నారు. గ్రూపుల పోరు తీవ్రమవుతోంది. టిక్కెట్లు ఆశించే నేతలు కూడా ఇప్పుడు సిట్టింగులకు తలనొప్పిగానే మారారనే చర్చ సాగుతోంది. ఇప్పటికీ ఎమ్మెల్యేల్లో సగానికిపైగా టిక్కెట్టుపై స్పష్టత లేదు. ఎవరికి వస్తుందో ఎవరికి రాదో కూడా తెలియడం లేదు. ఇవి కూడా ఎమ్మెల్యేలు నిరాసక్తతకు గురవ్వడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గంలో పోటాపోటీగా ఒకరిద్దరు నేతలు ఎమ్మెల్యేలకు పోటీగా టిక్కెట్లు ఆశిస్తున్నారు. గిద్దలూరులోనూ అన్నా రాంబాబుకు వ్యతిరేక గ్రూపు పావులు కదుపుతోంది. మార్కాపురంలో సిట్టింగు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి పోటీగా మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, హనుమారెడ్డి తదితరులు టిక్కెట్టు ఆశిస్తున్నారు. దర్శిలో పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి తన గ్రూపుతో రాజకీయ వ్యూహాలు నడుపుతున్నారు. టిక్కెట్‌పై ధీమాతో ఉన్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కూడా తన కుమారుడికి ఇక్కడే టిక్కెట్టు ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా తిరిగి పోటీకే సన్నాహాల్లో ఉన్నారు. ఇక్కడ పరిస్థితులపై పార్టీ నేతలతోనూ పలు దఫాలుగా భేటీలు జరిగాయి. అయినా గ్రూపులు ఆగలేదు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై మండల నేతలు ఇప్పటికీ గుర్రుగానే ఉన్నారు. ప్రాధాన్యత లేదని కొందరు.. పాలనలో తమ పెత్తనం లేదని మరి కొందరు నేతలు ▶ 2లో

అధికారుల పనితీరుకు

'స్పందన' అద్దం పట్టాలి

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి
- అధికారులకు ప్రణాళికా శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్ ఆదేశం



మాట్లాడుతున్న ప్రకాశం కలెక్టర్ దినేష్‌కుమార్


మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ యంత్రాంగ పనితీరుకు 'స్పందన' అద్దం పట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా శాఖ కార్యదర్శి జిఎస్‌ఆర్‌కెఆర్.విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల (ఎస్‌డిబి) సాధన, స్పందన కార్యక్రమాల అమలుపై మంగళవారం స్థానిక జిజిహెచ్ ఆడిటోరియంలో ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన అధికారులకు నిర్వహించిన అవగాహన, సమీక్షా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తమ జిల్లాలలో ఎస్‌డిసి, స్పందన కార్యక్రమాలను అమలు చేస్తున్న విధానాన్ని వివరించారు. స్పందన అర్జీలను నిర్దిష్ట గడువు (ఎస్‌ఎల్‌ఏ) లోపు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజయ్‌కుమార్ ఎస్‌ఎల్‌ఏ లోపు అర్జీలను పరిష్కరిస్తున్న తీరును అభినందించారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా సమర్థంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేసేలా ఈ కార్యక్రమానికి 'స్పందన'గా పేరు పెట్టినట్లు వివరించారు. ప్రభుత్వ ఆలోచనా విధానానికి తగినట్లుగా అధికార యంత్రాంగం స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, సుస్థిరాభివద్ధి లక్ష్యాల పట్ల కూడా ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి వాటి సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలని స్పష్టం చేశారు. పేదరికం, ఆకలిని నివారించి మంచి ఆరోగ్యం, నాణ్యమైన విద్య, పరిశుభ్రమైన తాగు నీరు అందించడం వంటి 17 లక్ష్యాలను పెట్టుకున్నామన్నారు. ప్రభుత్వం ▶ 2లో

ఆవేశమే యమపాశమై..

- కుటుంబ కలహాలతో భార్యపై చపాతీ కర్రతో భర్త దాడి..
- తీవ్ర రక్తస్రావమై ఆమె మృతి
- మనస్తాపంతో సముద్రంలో దూకి భర్త ఆత్మహత్య


అంజిరెడ్డి, పూర్ణిమ (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం, కొత్తపట్నం

కుటుంబ కలహాల నేపథ్యంలో ఆవేశంతో భర్త భార్యను చపాతీ కర్రతో కొట్టడంతో ఆమె మృతిచెందింది. మనస్తాపంతో భర్త కొత్తపట్నం సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. తాలూకా పోలీసులు, కొత్తపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాకా అంజిరెడ్డి (43), పూర్ణిమ (39) దంపతులు ఒంగోలులోని విరాట్‌నగర్‌లో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె బిటెక్ పూర్తిచేయగా.. రెండో కుమార్తె బిటెక్ చదువుతోంది. వీరిద్దరూ హైదరాబాద్‌లో ఉంటున్నారు. అంజిరెడ్డి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో అంజిరెడ్డి ఆవేశంతో అతని భార్య పూర్ణిమను చపాతి కర్రతో తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆమెకు రక్తస్రావమై.. అపస్మారక స్థితిలో పడిపోయింది. వెంటనే అక్కడ నుండి అంజిరెడ్డి వెళ్లిపోయాడు. అంజిరెడ్డి తండ్రి డాకా సుబ్బరామిరెడ్డి ఇంట్లోకి వెళ్లి చూడగా పూర్ణిమ రక్తపు మడుగులో ఉండటంతో వెంటనే తన తమ్ముడి కుమారుడు ఆదినారాయణరెడ్డిని ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆదినారాయణరెడ్డి వచ్చి వెంటనే ఆమెను ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. వాళ్లు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాలని చెప్పారు. అక్కడ నుండి ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

కొత్తపట్నం సముద్రంలో దూకి..

భార్యను చపాతి కర్రతో కొట్టిన భర్త వాకా అంజిరెడ్డి వెంటనే అక్కడ నుండి కొత్తపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటల ▶ 2లో

ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలి : పీడీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని ఎన్‌ఆర్‌ఇజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శీనారెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2021- 22 సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి బి. విజయ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శీనారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి కూలీ రూ.272 రూపాయలకు పెంచామన్నారు. జిల్లాలో గత ఏడాది ఉపాధి చట్టం ద్వారా కూలీలకు 1.70 కోట్ల పని దినాలు కల్పించామన్నారు. ఈ ఏడాది రెండు కోట్ల పని దినాలను పెంచినట్లు ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. మంచినీటి చెరువులను కూడా ఈ పథకం కింద అభివద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. ఎపిఒ కె .వాసంతి మాట్లాడుతూ 2021-22 సంవత్సరానికి సంబంధించి ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం ద్వారా మండలంలో 552 పనులకు సంబంధించి రూ.5,58,76,062 కూలీలకు చెల్లించినట్లు తెలిపారు. మండల పరిధిలోని ఆర్‌డబ్ల్యుఎస్, ఫారెస్ట్, ఎపిఒ, డబ్ల్యుడిసి, ఎన్‌ఆర్‌ఇజిఎస్ శాఖల ద్వారా 614 పనులకు రూ.10,73,74, 349 చెల్లించినట్లు తెలిపారు. జగనన్న కాలనీ లేఅవుట్లలో ల్యాండ్ లెవలింగ్ పనులను కూడా చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 15 నుంచి 27 వరకూ ఉపాధి చట్టం ద్వారా గ్రామాలలో చేసిన పనులను డిఆర్‌పిలు తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. రాఘవేంద్ర, జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటస్వామి, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ మాజీ ఎంపిపి దుంపా చెంచిరెడ్డి, అంబుడ్స్ మన్ మీరావలి, పిఆర్ ఎఇ రవిబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వాలిబాబు, ఎంపిడిఒ కార్యాలయ ఎఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీడీ శీనారెడ్డి

పాలకపక్షంలో కొలిక్కిరాని అసంతృప్తులు

(మొదటిపేజీ తరువాయి)

అసంతృప్తితో రగిలిపోతున్నారు. కనిగిరిలో బుర్రా మధుసూధన్‌యాదవ్‌కు టిక్కెట్టు లేదంటూ ఓ సామాజికవర్గ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇక్కడా రెండు గ్రూపులుగానే నేతలు చీలిపోయారు. టిక్కెట్టు ఆశించే నేతలు పెరిగారు. ఇలా అనేక చోట్ల పాలకపక్షంలో చీలికలు పేలికలుగా నేతలు నడుస్తున్నారు. ఐక్యత లేదు. సమన్వయం లేదు. పాలనలో పెత్తనం..అధికారం, ఆర్థిక వ్యవహారాల్లో పైచేయి కోసం ఎవరికివారే పావులు కదుపుతున్నారు. సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు ఇప్పుడు నాయకత్వ సమస్యల్లో ఇరుక్కుకున్నారు. ఏదేమైనా పాలకపక్షంలో పరిస్థితులు మాత్రం అధిష్టానానికి సవాలుగానే మారాయి. టిక్కెట్లపై స్పష్టత ఇస్తేనే కొంత గందరగోళం వీడే అవకాశం ఉందని చెబుతున్నారు.

అధికారుల పనితీరుకు 'స్పందన' అద్దం పట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించిన పథకాలు, కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యాలను సాధించేలా ప్రతి ఉద్యోగి తన స్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజల కనీస ప్రాథమిక అవసరాలు తీర్చడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించడంపై దష్టి పెట్టాలన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

జిల్లా అభివృద్ధి దిశగా చేసిన ఈ సూచనలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలుచేసేలా చూస్తామని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. స్పందన పిటిషన్ల పరిష్కారంలో నాణ్యత ఉండేలా మరింత దృష్టి పెడతామని, ఎస్.డి.జి. సాధన పైనా ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. పేదరిక నిర్మూలన, మెరుగైన జీవనోపాధి, బాలికలు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు.

ఎస్‌డిబి లక్ష్యాల సాధనకు ప్రాధాన్యం

మెరుగైన సమాజం కోసం ఎస్‌డిజి లక్ష్యాల సాధనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ప్రజా ఫిర్యాదులను తమ సొంత సమస్యలుగా భావించి అధికారులు వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకాశం జిల్లా ఎస్‌పి మలికాగార్గ్ మాట్లాడుతూ ఎస్‌డిజి, స్పందన అంశాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంపై ఉద్యోగులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిబ్బందిలో జవాబుదారీతనం పెరిగేలా, ప్రతి అర్జీని సీరియస్‌గా తీసుకుని సమర్థంగా సేవలందించేలా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమరావతి నుంచి వచ్చిన పాఠశాల విద్యా కమిషనర్ విజయదుర్గ, మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కోఆర్డినేటర్ సునీత, పురపాలక శాఖ అదనపు డైరెక్టర్ రవీంద్రబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ ఎన్‌వి భాస్కరరావు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శివశంకర్ బాబు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రాజెక్ట్ లీడర్ అశోక్, ఆర్‌టిజిఎస్ ప్రతినిధి సజన్, బాపట్లలోని ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ శిక్షకులు కె.శ్రీనివాసరావు ఆయా రంగాలలో ప్రకాశం, బాపట్ల జిల్లాల ప్రగతిని తెలియజేశారు. దీనిని మరింత మెరుగుపరచుకోవడానికి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో బాపట్ల జేసీ కె.శ్రీనివాసులు, బాపట్ల డిఆర్‌ఒ లక్ష్మీశివజ్యోతి, ప్రకాశం డిఆర్‌ఒ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, స్పందన సూపరింటెండెంట్ నాగజ్యోతి, ఇతర అధికారులు తదితరులుపాల్గొన్నారు.

ఆవేశమై యమపాశమై..

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో మృతదేహం ఒడ్డుకు రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విచారణలో పోలీసులు మృతదేహం వాకా అంజిరెడ్డిదిగా గుర్తించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

భాష్యంలో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంట పాడులోని భాష్యం హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ వై. జయకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్, డాక్టర్ శారదా దేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జోనల్ ఇన్‌ఛార్జి గణేష్, బి.సుశీల, స్వర్ణలత ,వైస్ ప్రిన్సిపల్ కొనికి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

రూ. 16.22 కోట్లతో బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి-దర్శి

2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 16.22 కోట్ల నిధులతో బడ్జెట్ ప్రతిపాదనను ఆమోదించినట్లు దర్శి నగర పంచాయతీ కమీషనరు వై.మహేష్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన నగరపంచాయతీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.24.83 లక్షలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.24.83 లక్షలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి బద్దెపురి రమేష్ తెలిపారు. 4 నెలల 27 రోజులకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. వేణుగోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కాలే శ్రీనివాసులు, ఇఒ రమేష్, కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణం పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1200 మందికి పైగా విద్యా ర్థులు చదువుతున్నారు. వారి అవసరాల రీత్యా భారీ షెడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తన గ్రాంటు నుంచి రూ. 24 లక్షలు మంజూరు చేశారు. ఈ పాటికే షెడ్డు నిర్మాణం పూర్తయింది. హంగులు దిద్దాల్సిఉంది. షెడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మంగళవారం పరిశీలించారు. త్వరగా పూర్తి చేసి వినియోగం లోకి రావాలని ఆకాంక్షించారు. పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి ఎమ్మెల్యేకి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


షెడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి


మాట్లాడుతున్న ఎంపిఆర్‌పిఎస్ జిల్లా అధక్షుడు కోటి మాదిగ

దళిత సర్పంచిపై

అసత్య అరోపణలు చేస్తే ఊరుకోం : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ దళిత సర్పంచిపై కొందరు చేసిన తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శింగరాయకొండ సర్పంచి తాటిపర్తి వనజ పై జనసేన పార్టీ నాయకుడు ఐనాబత్తిన రాజేష్ చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. కాలనే ఉద్దేశ్య పూర్వకంగా సర్పంచిపై ఆరోపణలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాటిపర్తి వనజా సర్పంచిగా ఎన్నికైనప్పుటి నుంచి పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తన సొంత నిధులతో కూడా కొన్ని అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు రాని సమయంలో తన సొంత నిధులతో జీతాలు అందజేసినట్లు తెలిపారు. సర్పంచి పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు డిఎల్‌పిఒ ఇచ్చిన నివేదికలో లేదని తెలిపారు. సర్పంచి నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఆమె ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. దళిత సర్పంచిపై అసత్య ప్రచారాలు చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నాయకులు డొక్కా వినోద్ మాదిగ, గాలి సూర్య ప్రకాష్ మాదిగ, తగరం మహేంద్ర మాదిగ, వరప్రసాద్, రాజు, సంతోష్, తిమోతి, నరేష్ పాల్గొన్నారు.

జడ్.మేకపాడులో అంధకారం

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని జడ్.మేకపాడు గ్రామంలో నెల రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు. రాత్రుల పూట గ్రామంలో అంధకారం నెలకొంటుంది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో విషపురుగులు సంచరిస్తుండటంతో బయటకు రావాలంటేనే ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలలు ఇంటి నుంచి బయటకు రావాలంటే హడలిపోతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 126/ 2015

పావులూరి వెంకటేశ్వర్లు ...వాది

వర్సెస్

పావులూరి శ్రీమన్నారాయణ వగైరాలు ..ప్రతివాదులు

టు,

డి6: ముప్వా సునీత భర్త శశికాంత్,
నక్కబోక్కలపాడు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు దావాలోని వాది మీపై దావా షెడ్యూలు ఆస్తిని భాగపంపిణీ చేయమని కోరి దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది: 10.4.2023 దికి వాయిదాగా ఉన్నది. కావున మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం10.30 గం॥లకు హాజరై తెలుపుకొనవలెను, లేని ఎడల దావాను మీ పరోక్షమందు తీర్మానింపబడునని ఇందు మూలకముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి
తేది 28.3.2023

ఇంటూరి హనుమంతరావు, బికాం, బిఎల్
అడ్వకేట్, అద్దంకి.
వాది తరుపు అడ్వకేట్



బాపట్ల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

అట్రాసిటీ కేసులలో విచారణ వేగవంతం చేయాలి: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసులలో విచారణ వేగవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ జిల్లాలో డీఎస్పీలతో ఎస్సీ/ఎస్టీ కేసులపై సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదయిన కేసుల వివరాలు, వాటి పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు ఫైల్స్‌ను పరిశీలించి సదరు కేసులలో దర్యాప్తు, నిందితుల అరెస్ట్, ఛార్జిషీటు దాఖలు తదితర విషయాలలో తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టాలని, కేసుల విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా నడుచుకోవాలని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసి, సమర్ధవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు, దర్యాప్తులో అలసత్వం వహించరాదని, అలసత్వం వహించిన పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో బాపట్ల డిఎస్‌పి ఏ శ్రీనివాసరావు, ఎస్సీ/ఎస్టీ సెల్ డిఎస్‌పి ఎవి రమణ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి బాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో భారీ దొంగతనం

రూ.3 లక్షల విలువైన బంగారు ఆభరణాల చోరీ

ప్రజాశక్తి-మద్దిపాడు



పరిశీలిస్తున్న పోలీసులు

పోలీస్ స్టేషన్‌కు కూత వేటుదూరంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు కిటికీ తలుపులు తెరచి లోపలకు ప్రవేశించి విలువైన నగలు దొంగలించిన ఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ టీ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక భాగ్యనగర్‌కు చెందిన గంటా రాంబాబు రెండో అంతస్తులో తన బెడ్ రూములో నిద్రిస్తుండగా రెండో బెడ్ రూములోని అలమరలో ఉన్న బంగారు ఆభరణాలను గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోయారు. సుమారు 15 సవర్ల బంగారు నగలు చోరీకి గురయ్యాయని, వీటి విలువ సుమారు రూ.3 లక్షలకు పైగా ఉంటుందని పేర్కొన్నారు. క్లూస్ టీమ్, డాగ్ స్కాడ్ వచ్చి పరిశీలన చేసినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో అడిషనల్ డిఎస్‌పి శ్రీధర్, డిఎస్‌పి యూ నాగరాజు, సిసిఎస్ సిఐ, బాలాజీ, స్థానిక ఎస్‌ఐ, సిబ్బంది పాల్గొన్నారు.



పొగాకు కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఎఎస్‌ఒ శ్రీనివాసులు

పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-మద్దిపాడు

మండలంలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం 936 బేళ్లు అమ్మకానికి రాగా 807 కొనుగోలు చేసినట్లు ఎఎస్‌ఒ శ్రీనివాసులు తెలిపారు. 129 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. పొగాకు కిలో గరిష్ట ధర రూ.200 కాగా, కనిష్ట ధర రూ.170. తొమ్మిది కంపెనీలు కొనుగోలులో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

భార్యాభర్తల వైరం

పురిటి బిడ్డకు శాపం

అలిగి వెళ్లిన భర్త ● అతని కోసం బయలుదేరిన భార్య ● బస్సులో ప్రసవం ● ఆడ శిశువు మృతి

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

అమ్మా, నాన్నా, నాపై మీకు దయ లేదా? నేను భూమ్మీదకు వచ్చేవరకయినా మీకు సహనం లేకపోయిందా? మీ గొడవ, మీ మనస్పర్థల వల్ల కదా నేను కనీసం భూమి మీదకు కూడా రాలేకపోయాను. పుట్టిన మరుక్షణమే కన్నుమూశాను. ఇకచాలు.. ఇప్పటికయినా కళ్లు తెరిచి ఒద్దికగా ఉండండి. అక్కను, అన్నను జాగ్రత్తగా చూసుకోండి..

ఇట్లు

కళ్లు తెరవకుండానే కన్ను మూసిన మీ చిన్న కూతురు

(ఆ పురిటిబిడ్డకు ఊహ తెలిస్తే ఇలానే అడిగేదేమో కదా!) ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి..



పురిట్లోనే కన్ను మూసిన పసిగుడ్డు

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన ఈబూది సాలమ్మ మూడో కాన్పు నిమిత్తం పుట్టినిల్లయిన త్రిపురాంతకంనకు వచ్చింది. కాగా ఆమె భర్త శ్రీను భార్యను చూసేందుకు సోమవారం త్రిపురాంతకం వచ్చాడు. రాత్రి వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. శ్రీను వెళ్లిపోయాడు. మనస్తాపం చెందిన భార్య సాలమ్మ కూడా మంగళవారం తెల్లారుజామున విశాఖపట్నం నుంచి కర్నూలుకు వెళ్లే మధురవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తన ఇద్దరు పిల్లలతో ఎక్కి అత్తారింటికి బయలుదేరింది. బస్సు పెద్దదోర్నాల మండలం ఐనముక్కల గ్రామ సమీపానికి వచ్చేసరికి ఆమెకు పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో బస్సు డ్రైవర్ రమణ బస్సును ఆపాడు. ప్రయాణికులు ఆమెకు సపర్యలు చేశారు. దీంతో ఆమె బస్సులోనే సుఖంగా కాన్పు అయ్యింది. బిడ్డ పుట్టింది. ప్రయాణికులు ఆమెను, పురిటి బిడ్డను స్థానికంగా ఉన్న ఆర్‌ఎంపీ వైద్యుడు కాశీరావుకు చూపించారు. కాశీరావు డబ్బులు తీసుకోకుండానే ప్రథమ చికిత్సలు అందించారు. అయితే బిడ్డ చనిపోవడంతో 108కు ఫోన్ చేశారు. ఎంతసేపటికీ 108 రాకపోవడంతో ఆటోలో ఆమెను పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి చికిత్సలు అందించారు. విషయం బంధువులకు తెలపడంతో వారు వచ్చి ఆమెను, పిల్లల్ని తీసుకువెళ్లారు.





పెద్దదోర్నాల వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలింతరాలు, దిగాలుపడి కూచున్న ఆమె పిల్లలు

పశు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



మందులు అందజేస్తున్న పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు

ప్రజాశక్తి-రేపల్లె: పశువులకు ఏ మాత్రం అనారోగ్యం వాటిల్లిన పశు యజమానులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే పశువైద్యుడిని సంప్రదించి చికిత్సలు చేయించాలని పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని విశ్వేశ్వరం పంచాయతీలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశువైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువులు అనారోగ్యానికి గురైతే సమీపంలోని వైద్యశాలకు తరలించాలని పేర్కొన్నారు. అనారోగ్యానికై గురై నడవలేని స్థితిలో ఉన్న పశువులకు వైద్యం అందించేందుకు పశు యజమానులు 1962కు కాల్చేస్తే అత్యవసర చికిత్స కోసం వైద్యసేవలు అందించేందుకు వైద్య బృందం ఆ పశువుల వద్దకు చేరుకుంటారన్నారు. అనంతరం శిబిరంలో పశువులకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా 103 పశువులకు గాలికుంటు టీకాలు, దూడలకు నట్టల మందు అందచేశారు. 58 పశువులకు తిరగకట్టేవి, అనారోగ్యంగా ఉన్నవాటికి దూడలుకు మందులు సరఫరా చేశారు. కార్యక్రమానికి డాక్టర్ ప్రవీణ్ కుమార్ బాపూజీ వర్ధన్, రైతులు పాల్గొన్నారు.

నా భూమిని ఆక్రమిస్తున్నారు: ఓ రైతు ఆవేదన

ప్రజాశక్తి-పంగులూరు



తన పొలంలో అక్రమంగా మట్టి తీశారని చెబుతున్న రైతు

తన పలుకుబడిని, పరపతిని ఉపయోగించి పక్కనే ఉన్న నా భూమిని ఆక్రమించేందుకు అద్దంకి సింగరాచార్యులు ప్రయత్నిస్తున్నాడని, అలవలపాడు గ్రామానికి చెందిన రైతు గరికపాటి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పు తక్కెళ్లపాడు రెవెన్యూలోని సర్వే నెంబరు 95/3లో తన తల్లి గరికపాటి తిరుపతమ్మ పేరుతో మూడు ఎకరాల ఒక సెంటు భూమి ఉందని చెప్పారు. ఆ భూమి పక్కనే ఉన్న తూర్పు తక్కెలపాడు గ్రామానికి చెందిన అద్దంకి సింగరాచార్యులు తన భూమిని ఆక్రమించుకునేందుకు కాలువ తీసి, ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, మంగళవారం ప్రజాశక్తికి వివరించాడు. తన భూమి పక్కన ఉన్న సర్వే నెంబరు 96 లోని ఐదు ఎకరాల 88 సెంట్లు భూమి, ప్రస్తుతం కోర్టు వివాదంలో ఉందని, అది పరిష్కారం కాకుండానే తన భూమిని కూడా ఆక్రమించుకునేందుకు సింగరాచార్యుడు ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. సర్వే నెంబర్ 96లోని 5 ఎకరాల 88 సెంట్లు భూమి ,గతంలో కుంటని దీనిలో నుంచి గ్రామ ప్రజలు నీళ్లు తీసుకెళ్లే వారిని, అందుకే దీనిని నేల కుంట అని పిలిచేవారని అన్నారు. ఈ నేల కుంటను ఆనుకొని ఎత్తయిన కట్ట ఉండేదని, ఆ కట్ట మీదుగా ఈ ప్రాంతానికి వెళ్లే రైతులు వెళుతూ ఉండేవారని శంకర్ తెలిపారు. అయితే సింగరాచార్యులు ఆ కట్టను తొలగించి నేలకుంటను పూడ్చివేసి, తన సొంత భూమిలా వాడుకుంటున్నాడని, పక్కనే ఉన్న తన భూమిని కూడా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని చెప్పాడు. అయితే తనకున్న పలుకుబడితో పోలీసులను కూడా ఆకట్టుకున్నాడని, పోలీసులు కూడా అతనికే వంత పలుకుతున్నారని ఆరోపించారు. మేము లేకుండానే మా భూములను కొలిచి ఆక్రమించుకునేందుకు సింగరాచార్యుడు ప్రయత్నిస్తున్నాడని అన్నారు. సింగరాచార్యుడు భూమిని కొలవకుండా హద్దురాళ్లు వేస్తున్నాడని, ఇది సరైనది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు భూమి మొత్తాన్ని కొలిచి హద్దులు వేయాలని, తమ భూముల ఆక్రమణలను అరికట్టాలని శంకర్ కోరారు.

పురుగు మందు సేవించి ఆత్మహత్య

వేటపాలెం యువకుడు బాపట్లలో మృతి

ప్రజాశక్తి-బాపట్ల

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాపట్ల పట్టణం గుంటూరు ఫ్లైఓవర్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. బాపట్ల పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా వేటపాలెం, రావూరిపేటకు చెందిన సయ్యద్ కరీముల్లా(38) కుటుంబ కలహాల కారణంగా పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడు రేషన్ ఇంటింటి పంపిణీ వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. కరిముల్లాకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండల పరిధిలోని మల్లాయపాలెం గ్రామ సమీపంలోని బివిఎల్ క్వారీ వద్ద కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మీనారా యణ (35) గత కొంతకాలంగా సత్యం మేస్త్రి వద్ద క్వారీలలో దినసరి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం మద్యం సేవించి గ్రానైట్ క్వారీ వద్దకు వెళ్లిన కొద్దిసేపటికి రోడ్డుపక్కనే సొమ్మసిల్లి పడిపోయాడు. అతనిని గమనించిన కార్మికులు, క్వారీ సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ వేమన మృతదేహాన్ని పరిశీలించి మృతుడి వివరాలు సేకరించారు మృత దేహాన్ని శవపంచనామా నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. మృతుడి వివరాలు పూర్తిగా తెలియరాలేదని ఎస్‌ఐ వివరించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

అత్తపై అల్లుడి దాడి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంగుపల్లి గ్రామానికి చెందిన బెజవాడ వెంకటమ్మపై ఆమె అల్లుడు సింగా యోసేబు దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం జరిగింది. తెలిసిన సమాచారం మేరకు.. దోర్నాల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సింగా యోసేబుకు వెంకటమ్మ కూతురిని ఇచ్చి వివాహం చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం పుట్టింటికి వచ్చిన భార్య ఇంటికి రావడం లేదు. పదేపదే ఇంటికి పంపించాలని అడిగినా అత్త పంపించకపోవడంతో మంగళవారం కాపుకాసి అత్తపై కోపంతో కర్రతో, కత్తితో దాడి చేశాడు. చుట్టుపక్కల వారు అతనిని పట్టుకొనే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయాడు. గాయాలైన వెంకటమ్మను పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు.

మాట తప్పిన ప్రభుత్వం

ప్రజాశక్తి-బాపట్ల

జగనన్న కాలనీల్లో నిరుపేదలకు స్థలాలిచ్చి గృహ నిర్మాణాలు చేపట్టకపోతే స్థలాలు లాక్కుంటామని బెదిరించడం ఏమిటని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ ప్రశ్నించారు. మంగళవారం బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శివన్నారాయణ మాట్లాడుతూ బాపట్ల జగనన్న కాలనీలోని లబ్ధిదారులకు సెంటున్నర స్థలం ఇచ్చి ఇల్లు కట్టకోమంటున్నారని పేర్కొన్నారు. ఇల్లు కట్టడానికి కనీసం రూ.10 నుంచి రూ.12 లక్షలు ఖర్చవుతుందని, ప్రభుత్వం అందించే రూ.లక్షా 80వేలతో గృహ నిర్మాణం ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరికే పరిస్థితి లేదని పేర్కొన్నారు. 216 జాతీయ రహదారికి, కార్పొరేట్ సంస్థలకు, రియల్టర్లకు, వెంచర్ల వేసేవారికైతే ఇసుక ఎక్కడ నుంచి సరఫరా అవుతుందో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. జగనన్న కాలనీలో అధికారుల ఒత్తిడితో కొంతమంది ఇల్లు నిర్మించుకున్నారు. మరికొందరైతే నిర్మించుకునే పరిస్థితి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

ఆక్రమించటంలో.. తగ్గేదేలే!


- గందరగోళంలో చీరాల మున్సిపాలిటీ
- టౌన్‌హాల్ స్థలంలో అక్రమంగా వెలిసిన దుకాణాలు
- పన్నులు వేసిన మున్సిపల్ అధికారులు, ఆపై కరెంట్ మీటర్లు
- లక్షల్లో చేతులు మారాయంటూ ఆరోపణలు

ప్రజాశక్తి-చీరాల

ఆక్రమణదారుల ఆగడాలకు అడ్డే లేకుండా పోతోంది. ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు తెల్లవారేసరికి ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని సొంత స్థలం లాగా నిర్మాణాలు చేపడుతుండటం పరిపాటిగా మారింది. అనుమతులకు మించి అపార్టుమెంట్లను అడ్డుగోలుగా నిర్మిస్తున్నారు. విషయం గమనించి ప్రశ్నించిన స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అదే ప్రభుత్వ అధికారులైతే వారి హోదాను బట్టి వారి వారి పంథాలో చేతులు తడుపుతూ చలామణి అవుతున్నారు. పట్టణంలోని కొందరు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి కాజేసే పనిలో ఉన్నారు. అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని అపార్టుమెంట్లు అనేకం ఉన్నా అధికారులు ఎప్పుడూ వాటిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. ఈ తరహాలో పొలిమేర రోడ్డులోని మున్సిపాలిటీకి చెందిన పాత టౌన్‌హాల్ స్థలం ప్రస్తుతం వివాదంగా మారింది.కంచె చేను మేస్తే అన్న సామెత గుర్తుకు వస్తుంది ప్రస్తుతం చీరాల మున్సిపాలిటి అదికారు పనితీరు చూస్తుంటే.మున్సిపల్ స్థలంలో చిరు వ్యాపారాలు కొనసాగించే వారి పై జులుం ప్రదర్శించే మున్సిపల్ అదికారులు మున్సిపల్ టౌన్‌హాల్ స్థలంలో అక్రమంగా వెలసిన దుకాణాలు మాత్రం కనిపించలేదా? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లక్షల నగదు చేతులు మారటంతోనే ఆక్రమణలో ఉన్న దుకాణాలకు మున్సిపల్ రెవెన్యు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టకుండా వాటికి పన్నులు కూడా వేశారని, దీంతో ఆమ్రణదారులు కరెంట్ మీటర్లు కూడా బిగించారనే ఆరోపణలున్నాయి. దీంతో చీరాల మున్సిపాలిటీలో గందరగోళ పరిస్థితి నెలకొంది. గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో కూడా పలువురు కౌన్సిలర్లు ఈ విషయం గురించి మాట్లాడారు. పొలిమేర రోడ్డు ప్రధాన రహదారిలోని మున్సిపల్ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రాత్రికి రాత్రి 3 దుకాణాలను ఎలా నిర్మిస్తారని, ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు షాపులు కట్టుకుంటే ఇంక కౌన్సిల్ ఎందుకంటూ ఆ వార్డు కౌన్సిలర్ మామిడాల రాములు అధికారుల తీరును దుయ్యబట్టారు. ఇలాంటి చర్యల వల్ల మున్సిపాలిటీకి చెడ్డపేరు వస్తుందని కూడా ప్రస్తావించారు. అయితే ఇంత జరుగుతున్నా మున్సిపల్ రెవెన్యూ అధికారులు మాత్రం మున్సిపల్ స్థలంలో అక్రమంగా దుకాణా నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు ఉన్న 3 దుకాణాలలో 2 దుకాణాలకు ఈ నెల 14వ తేదీన పులి వెంకటేశ్వర్లు పేరుతో రూ.2,562, చుండూరి వెంకటేష్ పేరుతో రూ.1,377 పన్నులు వేశారు. అయితే మార్చి నెలలో కొత్త పన్నులు నమోదు చేయరని, ఫైనాన్సు ఇయర్ ముగియనున్న తరుణంలో నూతనంగా నిర్ణయించిన ధరతో పన్నుల చెల్లింపులు ఉంటాయని అన్నారు. కావున ఏప్రిల్ నెల నుంచి కొత్త పన్నుల వేస్తారని, అయితే ఏ ప్రాతిపదికన పన్ను వేశారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పెద్దఎత్తున నగదు చేతులు మారాయని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.



పొలిమేర రోడ్డులో నిర్మించిన దుకాణాలు



దుకాణానికి బిగించిన విద్యుత్ మీటరు

ఈ వివాదంపై ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి మున్సిపల్ స్థలాలు అన్యక్రాంతం కాకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

డాక్యుమెంట్లు బట్టే పన్నులు వేశాం: ఆర్ఓ శ్యామల

దుకాణ నిర్మాణానికి సంబంధించిన అన్ని రకాల ధృవీకరణ పత్రాలను పరిశీలించి రెండు దుకాణాలకు పులి వెంకటేశ్వర్లు, చుండూరి వెంకటేష్ అను పేర్లతో పన్నులు వేయటం జరిగింది అన్నారు. ఆర్ఐ దుకాణాలకు సంబంధించి అన్ని వివరాలు పరిశీలించారని టిపిఓను కూడా సంప్రదించారని అన్నారు. ధృవీకరణ పత్రాలు అన్నీ సరిగా ఉంటే పన్నులు వేస్తామని ఆమె అన్నారు.



ఉపాస్ ఉచిత వైద్య శిబిరంలో పరీక్షిస్తున్న వైద్యులు జ్యోత్స్న

ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యం

ప్రజాశక్తి-అద్దంకి

ఆహార నియమాలు పాటిస్తూ ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరిగా చేస్తూ ఉంటే రోగాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం తెలిపింది. మంగళవారం మండల పరిధిలోని కుంకుపాడు గ్రామ పరిధిలోని కళ్లం స్పిన్నింగ్లో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మోకాళ్ల శాస్త్ర చికిత్స నిపుణుడు చావల ప్రకాష్ హాజరయ్యారు. వైద్యులు గోనుగుంట్ల శ్రీనివాస్, కొప్పుల జ్యోత్స్న ఈ శిబిరంలో దాదాపు 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళం ఇండస్ట్రీస్ రెసిడెన్షియల్ డైరెక్టర్ ఏ శివారెడ్డి సహాయ సహకారాలు అందించారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ మార్కెటింగ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా కిట్లు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సూరేపల్లి పాఠశాలలో పరీక్షా కిట్లు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని సురేపల్లి విపిఅండ్‌జిఎస్ఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు కైతేపల్లి సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ విద్యా ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు విజ్ఞతతో విద్యానభ్యసించి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు యాన్నం సురేష్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసశర్మ తదితరులు ఉన్నారు.



మహిళా రైతుల సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

ప్రజాశక్తి-అద్దంకి

రైతులకు సబ్సిడీతో కూడిన రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందిస్తామని ఏపిఎం సిహెచ్ కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మండల సమైక్య కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపిఎం కోటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటుగా మహిళలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాలను మహిళా రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. వ్యవసాయంలో అధునాతన పద్ధతులను పాటిస్తూ గిట్టుబాటు ధరలు ఉండే విధంగా ఎఫ్‌పిజిలు ఉండాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మంచి పద్ధతులు అవలంబిస్తూ దిగుబడి పొందే విధంగా మహిళా రైతులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐదుగురు మహిళా రైతులను డైరెక్టర్లుగా ఎంపిక చేశారు. సీసీలు ఎఫ్‌పిజిలు లీడర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా

ప్రజాశక్తి-వేటపాలెం

ఐసిడిఎస్ ప్రాజెక్టు సెక్టారులో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ పుష్పవల్లి హాజరై మాట్లాడారు. ప్రతి నెల 0–5 సంవత్సరాల పిల్లల ఎత్తు, బరువులు కరెక్ట్‌గా తీసి పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రతి రోజూ అంగన్‌వాడీ కేంద్రంలో మంచి పౌష్టికాహారం, గుడ్డు అందించాలని అన్నారు. టీచర్ల పరిధిలోని గృహ సందర్శనలు చేసి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు రక్త హీనత లేకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భిణి మొదలైన నుంచి బిడ్డపుట్టిన దగ్గర నుంచి 24 నెలలు ఉన్న కాల పరిమితిని గోల్డెన్ డేస్ అంటారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, మహిళా పోలీసు కల్పన, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కాములు చేసిన వాళ్లని కాపాడుతున్నారు

ప్రజాశక్తి-పంగులూరు



మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గొట్టిపాటి వెంకటరత్నకుమారి

మహిళలు రూపాయికి రూపాయి పొదుపు చేసుకొని, కూడబెట్టుకున్న డబ్బును స్కాములు చేసి కొల్లగొట్టిన వారిని శిక్షించాల్సిన అధికారులు మళ్లీ వారికే పెత్తనం ఇస్తూ కాపాడుతున్నారని పంగులూరు మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు, నూజిల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గొట్టిపాటి వెంకటరత్నకుమారి విమర్శించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ క్రాంతి పథంలో భాగంగా ఆసరా పథకాన్ని వైఎస్సార్ టోకరా పథకం అని పేరు మారిస్తే బాగుంటుందని ఆమె ఎద్దేవా చేశారు. మండలంలో అనేక గ్రామాల్లో వెలుగు పథకంలో స్కాములు జరిగాయని, నూజిలపల్లి గ్రామంలో కూడా సుమారు కోటి రూపాయలకు పైగా కుంభకోణం జరిగిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ కుంభకోణంలో నిందితులు ఎవరైనది అధికారులకు తెలుసని, ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆరు, ఏడు నెలలైనా ఇంతవరకు పోలీస్ డిపార్ట్మెంట్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా వారికే సపోర్ట్ చేసినట్టు ఉందని అన్నారు. వెలుగు కార్యాలయంలో కూడా కుంభకోణం చేసిన వారికే మళ్లీ పెత్తనాలు ఇవ్వడం దారుణంగా ఉందని వెంకటరత్నకుమారి విమర్శించారు. ప్రజల డబ్బులు కాజేసి, మళ్లీ వాళ్లకే డబ్బులు మూడు నాలుగు రూపాయలు వడ్డీలకు ఇస్తూ ప్రజలను మోసం చేసి తిరుగుతున్నారని, వాళ్లను కాపాడేందుకే రాజకీయ నాయకులు గాని, అధికారులు గాని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటివి మండలంలో అనేక గ్రామాల్లో జరిగినప్పటికీ చర్యలు లేవని, దీని ద్వారా మహిళలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ఆసరా పథకాన్ని పెట్టామని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారని నాయకులు పైకి చెబుతున్నా జరుగుతున్న కుంభకోణాల వల్ల గ్రామీణ మహిళలు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా మహిళాభ్యుదయాన్ని దృష్టిలో ఉంచుకొని కుంభకోణాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకొని, వారి ద్వారా దోపిడీకి గురైన సొమ్మును మొత్తం తిరిగి రాబట్టాలని, అధికారులు వాళ్లకు పెత్తనం ఇవ్వకుండా నిజాయితీగా పని చేయించాలని వెంకట రత్నకుమారి కోరారు.

నాగబోయిన రంగారావు మనవడికి డాక్టరేట్

ప్రజాశక్తి-పంగులూరు

సిపిఎం రాష్ట్ర నాయకులు, పంగులూరు గ్రామవాసి నాగబోయిన రంగారావు మనవడు నాగబోయిన మణిదీప్ డాక్టర్ పట్టా పొందాడు. గుంటూరు మెడికల్ కాలేజీలో నాలుగు సంవత్సరాలు ఎంబిబిఎస్ చదివి, హౌస్ సర్జన్ కూడా పూర్తి చేసి, ఈ నెల 26వ తేదీన కళాశాలలో జరిగిన స్నాతకోత్స వంలో డాక్టర్ పట్టా పొందాడు. మణిదీప్ సిపిఎం రాష్ట్ర నాయకులు నాగబోయిన రంగారావు మనవడు. మణిదీప్ పదవ తరగతిని ఒంగోలు గౌతమ్ మోడల్ స్కూల్‌లో చదివి, ఇంటర్మీడియట్ మంగళగిరిలోని గురుస్ అకాడమీలో చదివి 987 మార్కులు సాధించాడు. అనంతరం నీట్‌లో స్టేట్ ర్యాంక్ 381 సాధించి, గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు. హౌస్ సర్జన్ కూడా పూర్తి చేసిన మణిదీప్, పీజీ కోర్సును అమెరికాలో చేసేందుకు సిద్ధమవు తున్నాడు. తాత నాగబోయిన రంగారావు వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మణిదీప్, పీజీ కోర్స్ అనంతరం ఇండియాకు వచ్చి తన తాత లాగే సామాజిక సేవలో ఉండాలని భావిస్తున్నాడు. నాగబోయిన రంగారావు సిపిఎం నాయకులుగా, పంగులూరు మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసి, రైతు సంఘం నాయకుడిగా అనేక సమస్యలపై ఉద్యమాలు నడిపారు. రైతులు, పేదల కోసం పనిచేసిన ఆయన ఉమ్మడి ప్రకాశం జిల్లావాసులకు సుపరిచితులే. రంగారావు రెండో మనవడు నాగబోయిన రోహిత్ కూడా ప్రస్తుతం కర్నూలు మెడికల్ కాలేజీలో సీటు సాధించి చదువుతున్నాడు.



డాక్టర్ పట్టా పొందిన నాగబోయిన మణిదీప్ (మధ్యలో) చిత్రంలో నాగబోయిన రంగారావు

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం

చదువుకున్న వాళ్లకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చీరాల రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబూరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అక్కయ్యపాలెం పంచాయతీ రామాపురం స్థానిక ఎలిమెంటరీ స్కూల్‌లో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. 109 మంది బాలబాలికలకు, భోజనం చేయటానికి స్టీల్ ప్లేట్లు, రాగి జావ తాగటానికి స్టీల్ గ్లాసులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పోలుదాసు రామకృష్ణ, ఎస్‌వి స్వామి, హెడ్ మాస్టర్, కె నారాయణమ్మ, టీచర్స్ ఎస్ పద్మావతి, డి వీరాంజమ్మ, బాల బాలికలు పాల్గొన్నారు.



ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి- వెలిగండ్ల

కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య కోరారు. సిఐటియు మండల కమిటీ సమావేశం బుర్రా రత్తమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ,టైం స్కేల్ ,స్కీం వర్కర్లు ,డైలీ వేజ్ ఉద్యోగుల, కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కె.ఏసేరమ్మ, కె.నాగేశ్వరి, కోటికల వరలక్ష్మి, ఎం.రాణి, అన్నపూర్ణ, కె.లక్ష్మి, మరియమ్మ, కె.ధనలక్ష్మి, కండె బాలకష్ణ, వై.జయకుమారి పాల్గొన్నారు. **తర్లుపాడు :** కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకుడు జమ్ముల నాగరాజు కోరారు. మండల పరిధిలోని బుడ్డపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మున్నంగి రమేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **పామూరు :** కార్మికుల సమస్యలు పరిష్కార మయ్యేంత వరకు పోరాటం ఆగదని సిఐటియు మండల కార్యదర్శి కె.మాల్యాద్రి తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు నల్లచట్టాలు రద్దు చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, వై. వీరనారాయణ, షేక్ అల్లాభక్షు, మహాదేవయ్య, ఖాదరుబాషా, పిచ్చిరెడ్డి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. **పిసిపల్లి:** ఉపాధి పనిచేసే కూలీలకు రోజు వారి వేతనం రూ.600 ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండల పరిధిలోని నేరేడుపల్లి గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బడగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుపిఎ-1 ప్రభుత్వ హయంలో ఉపాధి చట్టాన్ని వామపక్షాల సహకారంతో సాధించుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేట్లు ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి, సుశీల, భవాని, సుబ్బమ్మ, సరోజనమ్మ, నాగరత్నమ్మ కూలీలు పాల్గొన్నారు.


సిసిపల్లిలో కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు


తర్లుపాడులో కూలీలతో మాట్లాడుతున్న నాయకులు


వెలిగండ్లలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు


పామూరులో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భూగర్భ జలాలను సంరక్షించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

భవిష్యత్ తరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, భూగర్భ జల సంరక్షణ ఇప్పటి నుంచే అవసరమని భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి. విద్యాసాగర్ తెలిపారు. రైతులు, విద్యార్థులు రేపటి తరం వారి నీటి అవసరాలపై అవగాహన పెంచు కోవాలన్నారు. స్థానిక జడ్‌పిబాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం. చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి, ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల అధికారులు, మార్కాపురం, పెద్దారవీడు మండలాల రైతులు, విద్యార్థులు,. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు క్రమశిక్షణతో చదవాలి

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థినులు పోటీతత్వం అలవర్చుకుని క్రమశిక్షణతో చదివి విద్యలో రాణించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు రామాదేవి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నట్లు తెలిపారు. చదువులో బాలికలు ఎక్కువ ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాలికల చదువు కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ విద్యార్థినులతో కలిసి కోలాటం ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టరు డాక్టర్ ఎస్ఎం. బాషా, నాయకులు ఇత్తడి దేవ దానం, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కురిచేడు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. మండల కేంద్రమైన కురిచేడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపూ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆర్థికాభివృద్ధి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెల్లం చంద్రశేఖరరావు, మేరువ పిచ్చిరెడ్డి, మేరువ సుబ్బారెడ్డి, యన్నాబత్తిన సుబ్బయ్య, బుల్లం వెంకటనరసయ్య, కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

మోడీ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-దర్శి

ఆలిండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై మోడీ ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గమని కాంగ్రెస్‌పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్లూరి కొండారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీపై కేసులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్‌లో మోడీ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ పై తప్పుడు కేసులు పెట్టి ఎంపీ అనర్హత వేటు వేయడం మోడీ, ఆదానీల కుట్ర అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లారెడ్డి, రమణారెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

రైతు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి : సిపిఎం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని వేములపాడు ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకులో వ్యవసాయం రుణం చెల్లిస్తూ గుండెపోటుతో మృతిచెందిన రైతు వెంకటేశ్వర్లు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఎం మండల కార్యదర్శి బడుగు వెంకటేశ్వర్లు కోరారు. మహమ్మదా పురం గ్రామానికి చెందిన చేగ్రోలు వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ దంపతులు వ్యవసాయం కోసం వేముల పాడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రుణం తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో నష్టాలు రావడంతో ఉపాధి కోసం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గుంటూరు వెళ్లినట్లు తెలిపారు. రుణం చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపినట్లు తెలిపారు. లోన్ చెల్లించడంలో జాప్యం కావడంతో బ్యాంకు మరోసారి కోర్టు ద్వారా నోటీసులు పంపినట్లు తెలిపారు. దీంతో వెంకటేశ్వర్లు, తిరుపతమ్మ దంపతులు లోను చెల్లించేందుకు బ్యాంకు వద్దకు వచ్చినట్లు తెలిపారు. కౌంటర్‌లో నగదు చెల్లిస్తున్న సమయంలో వెంకటేశ్వర్లు గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు తెలిపారు. రైతు మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి వారి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. బ్యాంకు రుణాన్ని కూడా పూర్తిగా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మత్స్య సంపద యోజన పథకం అమలుపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంరక్షణ, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పర్షోత్తం రూపాల సమాధానమిస్తూ ఆత్మ నిర్భార్ భారత్ ప్యాకేజీలో రూ. 20,500 కోట్ల పెట్టుబడితో 2020-21 నుంచి 2024-25 వరకు సాగే ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని కేంద్ర ఆమోదించిందన్నారు. లబ్ధి ఆధారిత, లబ్ధి రహిత ఆధారిత అనే రెండు ప్రత్యేక భాగాలూగా ఉండే పథకంలో చేపల ఉత్పత్తి, ఉత్పాదకత, మౌలిక సదుపాయం - పంట అనంతర నిర్వహణ, మత్స్య నిర్వహణ, నియంత్రణ అనే మూడు విస్తృత భాగాలలో రక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తి - ఉత్పాదకత, సాంకేతికత, నాణ్యత, పంట అనంతర మౌలిక సదుపాయం, నిర్వహణ, ఆధునీకరణ, విలువల బలోపేతం, సామర్థ్య గుర్తింపు, మత్స్యకారుల సంక్షేమం వంటి విషయాలకు సంబంధించి క్లిష్టమైన అంతరాలు పరిష్కరించడం ఈ పథక విశిష్ట లక్షణాలని మంత్రి తెలిపారు. దేశం మొత్తంలో మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 12,03,503.50 లక్షలు కాగా, రూ. 4,53,637.01 లక్షలు కేంద్ర వాటాకు గాను రూ. 2,10,343.16 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 2,12, 102.97 లక్షలు కాగా, రూ. 54,488.28 లక్షలు కేంద్ర వాటాకు గాను రూ. 18,659.97 లక్షలు విడుదల చేశామన్నారు. దేశం మొత్తంలో 10,21,529 మంది లబ్దిపొందగా, ఆంధ్రప్రదేశ్‌లో 1,20,925 మంది లబ్ది పొందారన్నారు. 2023-24 బడ్జెట్‌లో రూ.6,000 కోట్లుతో ఒక కొత్త ఉప పథకాన్ని కూడా కేంద్రం ఆమోదించిందన్నారు. దేశంలో 2021-22 లో ఆల్ టైం రికార్డుగా 162.48 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగి రూ. 57,586 కోట్లు ఎగుమతి ఆదా యంగా సమకూరినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

ఉచిత పశువైద్యశిబిరం

ప్రజాశక్తి- దర్శి

మండల పరిధిలోని చలివేంద్రం గ్రామంలో స్థానిక కృషి విజ్ఞానకేంద్రం, పశువైద్యశాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ లీలాకృష్ణ గేదెలలో గర్భనిర్ధారణ, గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎహెచ్ డాక్టర్ పురుషోత్తంరాజు, డాక్టరు బసవయ్య, శాస్త్రవేత్త జాహ్నవి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు విజయలక్ష్మి, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

'వెలిగొండ'కు రూ.400 కోట్లు ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 4వేల కోట్లు మంజూరు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వెలిగొండకు అన్యాయం చేస్తోందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం కారణంగా వేలాది మంది రైతులు ఏటా పంట నష్టాలతో కోలుకోని విధంగా ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు. కరవు కారణంగా రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఈ ప్రాంత రైతులను వీలైనంత త్వరగా ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కర్నాటకలో అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్రం రూ. 500 కోట్ల నిధులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అదే తరహాలో వెలిగొండ ప్రాజెక్టు కూడా నిధులు ఇవ్వాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చేందుకు, ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 4వేల కోట్లు అవసరమన్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి లేఖను పంపినట్లు ఆయన తెలిపారు. అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు రామిరెడ్డి, కె.డేవిడ్, పి.రంగారెడ్డి, షేక్ నబీరసూల్, పిచ్చయ్య, తిరుపతయ్య, ఖాశిం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాలి వెంకటరామిరెడ్డి



వృద్ధులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

వృద్ధులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని గార్లపేటరోడ్డులోనున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్యసేవలు అందక ఇబ్బంది పడుతున్న విషయం గురించి తెలుసుకున్న సిపిఎం నాయకులు పివి.శేషయ్య మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు దృష్టికి తీసుకు పోయారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు ఈ విషయాన్ని వైద్యసిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం వైద్యపరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్,వైద్య సిబ్బందికి పివి. శేషయ్య ధన్యవాదాలు తెలిపారు.

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి - గిద్దలూరు

మండలంలోని పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10.వతరగతి చదువుతున్న విద్యార్థులకు యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ముర్రి పిచ్చయ్య పరీక్ష సామగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ పరీక్షల విధి విధానాలను వివరించి, విద్యార్థులందరు నూరు శాతం ఉత్తీర్ణత సాధించుటకు తగిన సూచనలు చేశారు. దాత డాక్టర్ ముర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోధ్యాయుడు బొర్రా వెంకట రత్నం, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రత్యేక ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు తెలిపారు. మండల పరిధిలోని వై.కొత్తపల్లి ప్రభుత్వ యుపి పాఠశాలలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. నూతన ఆధార్ కార్డు, చేర్పులు, మార్పులు అవసరమైన వారికి ఈ ఆధార్ కేంద్రం ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు సచివాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ విఆర్ఒ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల

స్థానిక కస్తూరి బాలికల పాఠశాలలో 6,7,8,9 తరగతుల్లో ఖాళీసీట్లు, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి కొండమ్మ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 27 నుంచి ఏప్రిల్ 20లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7702076048,9705696386 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేడు టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-టంగుటూరు

టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. టిడిపి ఆర్భావించి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మల సెంటర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

పాలకుల కుట్రలను ప్రతిఘటించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకుడు పివి.శేషయ్య

ప్రజాశక్తి-వెలిగండ్ల



మాట్లాడుతున్న పివి.శేషయ్య

భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా వెలిగండ్ల, మొగులూరు జడ్‌పి హైస్కూల్స్‌లలోని విద్యార్థుల మంగళవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకుడు పివి.శేషయ్య మాట్లాడుతూ నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగులెత్తిన నేటి పాలకులే ప్రస్తుతం కార్పొరేట్ దొంగలకు ఊడిగం చేస్తున్నారన్నారు. ప్రజల హక్కులను అణిచివేసేందుకు పాలకులు చేస్తున్న కుట్రలను ప్రతిఘటించి ఓడించడమే నాటి స్వాతంత్ర ఉద్యమం వీరులకు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్రం సాధించి 75 ఏళ్ల అయిన సందర్భంగా అమృతభారత్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన పాలకులు, ప్రజల సమస్యల పరిష్కారంలో వక్ర భాష్యం చెబుతున్నారన్నారు. రైతు జీవితం అప్పులతో ప్రారంభమై ఆత్మహత్యలతో ముగుస్తుందని తెలిపారు. వలస కూలీలు బతుకుతెరువు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్తున్నట్లు తెలిపారు. మురికివాడలలో ప్రజలు దుర్భరమైన జీవితాలు గడుపు తున్నట్లు తెలిపారు. పౌష్టికాహార లేమితో పట్టెడన్నం కోసం పేదలు ఆకలితో అలమటి స్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు పట్ల చిన్నచూపు

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల



పాదయాత్రలో కందుల నారాయణరెడ్డి

వెలిగొండ ప్రాజెక్టు పట్ల చిన్నచూపు తగదని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కందుల నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర మండల పరిధిలోని మునగ పాడు, వెలిగండ్ల, మంగాపురం, నాగరాజుకుంట, చినారికట్ల గ్రామాల్లో మంగళవారం సాగింది. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మూడున్నరేళ్లగా ప్రాజెక్టు గురించి పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. 2024లో టిడిపి గెలిపిస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబూరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, పొదిలి ఎఎంసి మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, జిల్లా కార్యదర్శి గౌస్‌బాషా, టిడిపి మండల మాజీ కన్వీనర్లు కనకం నరసింహారావు, వరికూటి వెంకటరామిరెడ్డి, నాయకులు కె.రామిరెడ్డి, సాల్మన్, రోశయ్య, కె.నాసరయ్య, పి.సుఖదేవ్, బాషాపతి నాయుడు, కాటంరాజు, పి.వెంకటేశ్వరరెడ్డి, బయ్య నాగేశ్వరరావు, వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, బరిగె బాలయ్య, నరసింహారావు, రమణారెడ్డి, డేవిడ్, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని గణేష్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మి కార్యకర్త మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైఎస్‌ఆర్ కిట్, బాలామృతం, పాలు, గుడ్లులోని పోషక విలువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పి.అమృత, అంగన్‌వాడీ నరసమ్మ, ఆశా వర్కర్ పి. విజయలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుబ్బమ్మ తెలిపారు. మండల పరిధిలోని వీరభద్రాపురంలో పోషణ్ పక్వాడపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బమ్మ మాట్లాడుతూ పోషన్ పక్వాడా కార్యక్రమం ఈ నెల 20 నుంచి వచ్చేనెల 3 వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరభద్రాపురం వైస్ సర్పంచి ముటుకూరి కోటేశ్వరరావు , సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ బాలకష్ణ , వైసిపి నాయ కుడు పెద్ద చెంచిండ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు షేక్ ఆయిషా, అంగన్‌వాడీలు సుభాషిణి, సుబ్బ రత్నమ్మ, చెన్నకష్ణమ్మ ,నాగమణి, ఇందిరా రత్న కుమారి , లక్ష్మమ్మ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు. **పొన్నలూరు :** మండల పరిధిలోని బోగనంపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ చిరు ధాన్యాలు, పోషకాహారం, ఆరోగ్య సూత్రాల గురించి గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుల సంఘం నాయకులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి

పార్టీ గెలుపు కోసం పనిచేయాలి

వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

వివిధ విభాగాల్లో పదవులు తీసుకున్న నాయకులంతా వచ్చే ఎన్నికల్లో వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కోరారు. వైసిపి వికలాంగుల సంఘం మార్కాపురం టౌన్ అధ్యక్షుడు నడికట్టు రమణారెడ్డి అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు జంకె వెంకటరెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పదవులు పొందిన వారంతా ఇప్పటి నుంచే పార్టీ బలోపేతం చేయడంలో నిమగ్న మవ్వాలన్నారు. వికలాంగులకు ప్రభుత్వం నుంచి అందే సాయం తప్పక అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం టౌన్ కమిటీ కార్యదర్శి విడదల అశోక్, టౌన్ ఉపాధ్యక్షుడు రహమాన్, నాయకులు సురేంద్ర, పీరా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

5న చలో ఢిల్లీ.. జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వంకాయలపాటి రాణి



చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాణి, నాయకులు



భగవాన్‌రాజు పాలెంలో రైతులతో మాట్లాడుతున్న తలపనేని రామారావు

ప్రజాశక్తి-బాపట్ల

వచ్చే నెల 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి వంకాయలపాటి రాణి పిలుపునిచ్చారు. మంగళవారం బాపట్ల పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు మోంద్రు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వంకాయలపాటి రాణి మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రతి కుటుంబానికి 200 రోజులు తగ్గకుండా పని కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఉపాధి హామీ పని ఒక పూట ఉండేదని, అటువంటిది ఇప్పుడు రెండు పూటలు చేయాలనే విధానాన్ని విరమించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమస్యలపై జరిగే 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్, మందుల ధరలు, ఆహార పదార్థాలతో సహా నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచారు. జీఎస్టీ, చెత్త పన్ను విధించి ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ మీటర్లు డిజిటల్ మీటర్లు తెస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పేద ప్రజలకు కొద్దిపాటి ఆదాయాన్ని కల్పించే పనికి ఆహార పథకాన్ని నిధులు తగ్గించి పనులు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడబీకుతున్నారని విమర్శించారు. నల్లధనం మొత్తం తెస్తామని, ప్రతి ఒక్కరి ఎకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి సామాన్య మధ్య తరగతి ప్రజలు మోసం చేశారన్నారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి కృష్ణమోహన్, జిల్లా నాయకులు బి అగస్టీన్, తంగిరాల వెంకటేశ్వర్లు, నూతలపాటి కోటేశ్వరావు, బొనిగల సుబ్బారావు, మురుగుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

పంగులూరు: రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరలకై పార్లమెంటులో చట్టం చేయాలని, 2022 విద్యుత్ సంస్కరణ బిల్లు రద్దు చేయాలని, వ్యవసాయ పంప్ సెట్లకు మీటర్ల రద్దుచేసి, ఉచితంగా కరెంటును కొనసాగించాలని కోరుతూ, ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కమిటీ కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. మంగళవారం పంగులూరు మండలంలోని అలవలపాడు, రేణింగవరం, ముప్పవరం, భగవాన్ రాజుపాలెం, గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 65 శాతం ప్రజలు ఆధారపడిన, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేసేందుకు తెచ్చిన మూడు నల్ల చట్టాలను విద్యుత్ బిల్లు రద్దుపై రైతులు ఏడాది పాటు నడిపిన చారిత్రాత్మక రైతు ఉద్యమానికి తలొగ్గి ప్రభుత్వం చట్టాలను రద్దు చేస్తూ ప్రకటించిందని, రైతు సంఘాలతో చర్చించి ఆ సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని లిఖితపూర్వక హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. దేశ ప్రజలు కూడబెట్టుకున్న ప్రభుత్వ రంగ ఆస్తులను తెగ నమ్ముకుంటున్నారని, కార్మికుల హక్కులను కాలుస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక రక్త మాంసాలను హరించివేస్తున్నారన్నారు. రైతుల హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు.

రాష్ట్రాల హక్కులను హరించి రాజ్యాంగానికి పెను ప్రమాదం తెస్తున్నారని విమర్శించారు. పై సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో రైతు సోదరులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మిలిటరీ మద్యం అమ్ముతూ వ్యక్తి పట్టుబడిన సంఘటన మండల పరిధిలోని గుల్లపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. నగరం సెబ్ సిఐ దేవర శ్రీనివాస్‌కు అందిన ముందస్తు సమాచారం మేరకు మంగళవారం గుల్లపల్లిలోని బుర్లెమ్మ డొంకలో సిబ్బందితో కలిసి దాడిచేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో కూడా వందల సంఖ్యలో మద్యం సీసాలు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. కార్యక్రమంలో గుల్లపల్లి విఆర్‌ఓ కె రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-నగరం

బాపట్ల జిల్లా నగరం కళాశాలలో ఈరోజు యాంటీ డ్రగ్స్ సంకల్పం అనే కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలు వాడటం వలన జరిగే అనర్థాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రేపల్లె డిఎస్పి టి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులో ఆల్కహాల్, గంజాయి, కోకాయ, టొబాకో మొదలగు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం చెడిపోయి మానసిక రోగులుగా మారుతున్నారని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు సేవించి రోడ్డు ప్రమాదాలకు



మాట్లాడుతున్న పోలీసు అధికారి

గురవుతున్నారని పేర్కొన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ, ఎస్‌ఐలు డి రామకృష్ణ, కొండారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పంట నష్టం వివరాలు నమోదు చేయండి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు 33 శాతానికి పైగా నష్టపోయిన రైతుల వివరాలను మాత్రమే నమోదు చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్విపి కుమారి అన్నారు. మంగళవారం పంట నష్టపోయిన రైతుల వివరాలను తెలుసుకునేందుకు వీఆర్వోలు, విఏఏ, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకున్న వారి వివరాలను మాత్రమే నమోదు చేసి, ఈ నెలాఖరులోపు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పంట నష్టపోయిన రైతుల వివరాలను ప్రదర్శించాలన్నారు. ఆయా గ్రామాలలోని రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రకారం ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

బిసిల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-భట్టిప్రోలు



కొల్లు రవీంద్రను సన్మానిస్తున్న బిసి కార్యదర్శి డోలా

రాష్ట్రంలో బిసి వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీమంత్రి, రాష్ట్ర బిసి సెల్ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ ప్రధాన పార్టీ కార్యాలయంలో 1.3 జోన్ పరిధిలోని పార్టీ నాయకులకు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పులిమి డోలా శివకుమార్ కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి అప్పగించినందుకు కృతజ్ఞతగా దుశ్శాలువతో సత్కరించారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని డోలా హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపాల శివ ప్రసాద్, మాచర్ల నాగరాజు, పట్టేం గోపాలరావు, కౌతారపు యశోద, వమనపల్లి కోటేశ్వరరావు, అనగాని ఏడుకొండలు తదితరులు ఉన్నారు.



మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న శాసనసభ్యులు కోన రఘుపతి

ప్రతి ఆడపడుచు లక్షాధికారి కావడమే లక్ష్యం

ప్రజాశక్తి-కర్లపాలెం: కర్లపాలెం మండలం వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కోన రఘుపతి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కర్లపాలెం మండలం మొత్తం మీద 1079 గ్రూపులు ఉండగా వైఎస్సార్ ఆసరా కింద 9 కోట్ల 82 లక్షల రూపాయలు మూడో విడతగా మంజూరు చేసినట్లు తెలిపారు. పుట్టిన బిడ్డ నుంచి ముసలివాళ్ల వరకూ ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించి తగు పథకాలను అమలు చేయడంతో పాటు, మహిళాభివృద్ధి ద్వారానే కుటుంబాభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. తదనంతరం మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా డిపిఎం లక్ష్మాచారి, ఏపీఎం శ్రీనివాస్‌రెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు సిహెచ్ నాగమల్లేశ్వరి, సెక్రటరీ ధనలక్ష్మి, సర్పంచ్ నక్క లలితకుమారి, మండల కన్వీనర్ సీతారామరెడ్డి, జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ యారం వనజ, ఉపాధ్యక్షులు పి సుబ్బారావు, ఎంపీటీసీలు తాండ్ర సాంబశివరావు, ఆసిఫ్ ఆలీ, సర్పంచులు నాని, శ్రీనివాసరెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మాయపాలెం మండల ప్రాథమిక మెయిన్ స్కూల్ విద్యార్థులకు 6,600 రూపాయల విలువైన 300 రాత పుస్తకాలను పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ అద్దంకి వారి సౌజన్యంతో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, సెక్రటరీ చిన్ని మురళీకృష్ణ, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల ట్రస్ట్ చైర్మన్ పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరి రామయ్య, కాంప్లెక్స్ చైర్మన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కెవి శ్రీనివాసరావు, రోటరీ సభ్యులు డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రంమౌళి, నర్రా శ్రీలక్ష్మి, చప్పిడి వీరయ్య, స్కూల్ ఉపాధ్యాయుడు మలాది కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది, విద్యా కమిటీ వైస్ చైర్మన్ పాల్గొన్నారు. సభలో వక్తలు మాట్లాడుతూ తిమ్మాయపాలెం మండల ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కరి రామయ్యను అభినందించారు. విద్యార్థులు అన్ని వసతులను ఉపయోగించుకొని, చదువులలో కృషి చేసి బాగా రాణించాలని అభిలషించారు. సభానంతరం దాత పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తిని ఘనంగా సత్కరించారు.

డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు: మహిళా సాధికారతే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. పర్చూరు ఏఎంసి మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం జరిగిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలు వరుసగా మూడు సంవత్సరాలకు రూ.7.64 లక్షలు లబ్ధిపొందారని పేర్కొన్నారు. చిరువ్యాపారాలు చేసుకొని ఎంతోమంది ఆర్థికంగా ఎదిగి ఇతరులపై ఆధారపడకుండా స్వావలంబన దిశగా సాగుతున్నారన్నారు. బ్యాంకుల్లో ఉన్న డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రూ.10,40,06,185 చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ఏపిఎం లాజరు, ఎంపిపి మేకా ఆనందకుమారి, మండల ఉపాధ్యక్షురాలు కోట ప్రసన్న, సర్పంచ్ మల్లా అంజమ్మ, జెక్కిరెడ్డి సుబ్బాయమ్మ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలునికి గాయాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి: చెరుకుపల్లి మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతున్న ఎనిమిది సంవత్సరాల బాలుడిని వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో బాలునికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి వెంటనే బాలుడికి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

అదుపు తప్పి కారు బోల్తా

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

అతివేగంగా వచ్చిన కారు బోల్తా పడిన ఘటన మంగళవారం బల్లికురవ మండలంలోని ఎస్టీ కాలనీ వద్ద జరిగింది. బల్లికురవ సంతమాగులూరు రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ నడుపుతున్న సుధాకర్ కుమారుడు(మైనర్) మంగళవారం సాయంత్రం అతివేగంగా కారు నడుపుతూ మల్లాయపాలెం రోడ్డు నుంచి బల్లికురవ వచ్చే క్రమంలో అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి ఎస్టీ కాలనీ వద్ద బోల్తా పడింది. ఈ రోడ్డులో ప్రయాణిస్తున్న స్థానిక కాలనీవాసులు కారులోనే మైనర్ బాలుడిన బయట తీశారు. ఈ ప్రమాదంలో బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి.

యర్రగొండపాలెంలో భారీ వర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంతో పాటు మండలం లోని పలు గ్రామాలలో మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలులు బలంగా వీచాయి. ఈ వర్షం, గాలుల ప్రభావంతో పలు గ్రామాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. యర్రగొండపాలెంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ ప్రసారం నిలిచిపోయింది. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోకి నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. తీగలు, తెగిపోయినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. కల్లాల్లో ఉన్న ఆరేసిన మిర్చి అక్కడక్కడా తడిసిందని రైతులు వాపోయారు. ఈ వర్షం వాణిజ్య పంటలకు ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు.


యర్రగొండపాలెంలో కురుస్తున్న వర్షం

జలజీవన్ మిషన్ పథకం ద్వారా

తీరిన తాగునీటి సమస్య: కోన

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

మండలంలోని ఖాజీపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని రామ్‌నగర్‌లో నివసించే ప్రజలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్య తీరినట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మంగళవారం జలజీవన్ మిషన్ ద్వారా బోర్లను కోన రఘుపతి ప్రారంభించారు. కోన రఘుపతి చొరవతోనే ఈ సమస్య తీరిందనిఖాజీపాలెం గ్రామ సర్పంచ్ కుంఠం అనూష ప్రసన్నరాజు, వైస్ ఎంపీపీ దెందుకూరు సీతారామరాజు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ భాగ్యరాజు, దేవేంద్రరాజు, కృష్ణమూర్తిరాజు, రామచంద్ర రాజు, ఏసుభక్తి పాల్గొన్నారు.


బోర్లను ప్రారంభిస్తున్న కోన రఘుపతి

బాపట్లలో ఈ ఏడాది..

20 గంజాయి కేసులు నమోదు

- 637 కిలోలు స్వాధీనం
- 70 మంది అరెస్ట్
- ఎస్‌పి వకుల్‌జిందాల్ వెల్లడి


సమీక్షలో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో 2023లో గంజాయికి సంబంధించి 20 కేసులు నమోదు చేశామని ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. ఈ 20 కేసులలో 637 కిలోల 176 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ గంజాయి అక్రమ రవాణాలో 70 మంది ముద్దాయిలను అరెస్టు చేసి.. రిమాండ్‌కి పంపామన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయిలో ఎక్కువ మొత్తం మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలోనే పట్టుబడిందన్నారు. వర్చువల్ విధానంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులతో గంజాయి కేసులపై ఎస్‌పి వకుల్ జిందాల్ సమీక్ష జరిపారు. గతంలో నమోదైన గంజాయికి సంబంధించిన కేసులను గురించిన వివరాలు, ముద్దాయి వివరాలు అధికారుల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిల ప్రస్తుత జీవన విధానం, వారు మరలా గంజాయి ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందా? వంటి వివరాలను అధికారుల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో గంజాయిని అరికట్టే లక్ష్యంగా నిరంతరం గంజాయి విక్రయదారులపై నిఘా ఉంచాలన్నారు. ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి గంజాయి ఉన్న ప్రదేశాలలో మెరుపు దాడులు నిర్వహించాలన్నారు. గంజాయి కలిగి ఉన్న నిందితులను అదుపులోకి తీసుకుని, వారు గంజాయి ఎవరి వద్ద నుండి కొనుగోలు చేశారు.. వారి వివరాలు, ఎవరెవరికీ విక్రయిస్తున్నారు వారి సమాచారం తెలుసుకొని జిల్లాలో గంజాయి మీద ఉక్కుపాదం మోపి సమూలంగా అరికట్టాలన్నారు. గంజాయి సంబంధిత కేసులలో ముద్దాయిలుగా ఉన్న వారిపై సంబంధిత పోలీస్‌స్టేషన్‌లలో షీట్స్ తెరవాలని అధికారులకు సూచించారు. నేరస్తుల ప్రవర్తనలో మార్పు రాకుంటే వారిపై పి.డి చట్టం ప్రయోగిస్తామన్నారు. ఇటీవల కాలంలో గంజాయి నిర్మూలన కోసం నిరంతర దాడులు చేస్తున్నామని, ఈ క్రమంలో జిల్లాలోని మార్టూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మార్చి 19 మరియు 24 తేదీలలో అక్రమంగా రవాణా చేస్తున్న 140, 180 కేజీల భారీ మొత్తంలో గంజాయిని, రవాణాకు ఉపయోగించిన వాహనాలని సీజ్ చేసి గంజాయి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఈ కేసులలో దర్యాప్తు సాగించిన మార్టూరు సిఐ షేక్ టి ఫిరోజ్, ఎస్సై కమలాకర్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. సమావేశంలో రేపల్లె, చీరాల, బాపట్ల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్లు టి. మురళీకృష్ణ, పి.శ్రీకాంత్, ఏ.శ్రీనివాసరావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ పాల్గొన్నారు.


శింగరాయకొండలో పరిశీలిస్తున్న భద్రతాధికారి

మూడో రైల్వే లైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

నూతనంగా నిర్మిస్తున్న మూడో రైల్వేలైన్ పనులను భారత రైల్వే ముఖ్య భద్రతాధికారి ప్రంజీవ్ సక్సేనా మంగళవారం పరిశీలించారు. నెల్లూరు జిల్లా ఉలవపాడు నుంచి ప్రకాశం జిల్లా శింగరాయకొండ వరకూ నిర్మాణంలోనున్న మూడో లైన్ రైల్వేలైను పనులను పరిశీలించారు. తొలుత ఉలవపాడు, శింగరాయకొండ మధ్య మన్నేరు బ్రిడ్జిపై రైల్వేలైన్ నిర్మాణ పనులను చూశారు. రైల్వే లైన్‌లో ట్రాక్‌పై ట్రాలీపై శింగరాయకొండ వరకూ ప్రయాణించి రైల్వేలైన్ పనులను పరిశీలించారు. అనంతరం శింగరాయకొండ రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన గ్యాలరీని సందర్శించారు. గతంలో మన్నేరు బ్రిడ్జి వద్ద ఉన్న పరిస్థితిని ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గ్యాలరీ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ప్రత్యేక రైల్లో శింగరాయకొండ నుంచి ఉలవపాడు వరకూ నూతనంగా నిర్మించిన మూడో రైల్వే లైన్‌పై ప్రయాణించారు. కార్యక్రమంలో విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ షివేంద్రమోహన్, డిప్యూటీ భద్రతాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో నాలుగు గేదెలు మృతి

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని దూబగుంటలో విద్యుత్ షాక్‌తో నాలుగు గేదెలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మండల పరిధిలో దూబగుంట పంచాయతీ, కొత్తపల్లికి చెందిన కోటపాటి రమణారెడ్డికి చెందిన ఒక గేదె, అదే పంచాయతీలోని కాటంవారిపల్లికి చెందిన బూచి చంద్రశేఖరరెడ్డికి చెందిన మూడు గేదెలు ఉదయం మేత కోసం పొలం వెళ్లాయి. అక్కడ పందుల కోసం పెట్టిన కరెంటు వైరు గేదెలకు తగిలి షాక్‌తో నాలుగు గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమకు జీవనాధారం పోయిందని కన్నీటిపర్యంతమయ్యారు.

తోటలకు మురుగునీరే దిక్కు

పంటలకు కాపాడుకొనేందుకు రైతుల అవస్థలు..!


మురుగు నీటిని తోటలకు పంపు చేస్తున్న దృశ్యం


సాగులో ఉన్న బొప్పాయి తోట

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రైతులు సాగులో ఉన్న తోటలను కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసినా నీరు పడే పరిస్థితి లేదు. ఈ క్రమంలో డ్రైనేజీ నుంచి వచ్చే మురుగు నీటితో పంటలకు వాడుకునే దయనీయ స్థితి నెలకొంది. యర్రగొండపాలెం మేజర్ పంచాయితీ పరిధిలోని వై కొత్తపల్లి గ్రామ రైతులు మురుగు నీటిని పైపులైన్లు వేసి రెండు కిమీ దూరంలో ఉన్న తమ పొలాలకు తడులు పెట్టుకుంటున్నారు. పంటలను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంలో ప్రధాన రహదారి వెంట పట్టణానికి మొత్తం ఒకే ఒక డ్రైనేజీ వ్యవస్థ ఉంది.

యర్రగొండపాలెం డ్రైనేజీ నీటితో..

ఈ డ్రైనేజీలో నిత్యం పట్టణంలోని మురుగునీరు పారుతుంటాయి. ఈ నీటిని పంటలకు వినియోగించుకుని వేసిన పంటలను రక్షించుకునేందుకు రైతులు పోటీ పడుతున్నారు. యర్రగొండపాలెం పట్టణానికి సుమారు మూడు కిలో మీటర్ల దూరంలో వై.కొత్తపల్లి గ్రామం ఉంది. ఈ గ్రామ రైతులు ప్రతి ఏడాది మిర్చి, బొప్పాయి, అరటి, బత్తాయి పంటలు సాగు చేస్తుంటారు. ఇక్కడ ప్రధానంగా బోర్ల పైనే ఆధారపడి లక్షలు ఖర్చు చేసి పంటలు వేస్తుంటారు. ఈ ఏడాది సైతం ఈ పంటలు వేశారు. చేతికొచ్చిన పంటలను కాపాడుకునేందుకు నీటి కోసం ఉన్న బోర్లు ఎండిపోవడంతో అదనంగా వెయ్యి అడుగుల లోతులో బోర్లు వేసుకున్నా చుక్క నీరు పడలేదు. దీంతో వేసిన పంటలను కాపాడుకునేందుకు యర్రగొండపాలెం పట్టణంలోని డ్రైనేజీ నీరే దిక్కైంది. ఈ నీటి కోసం చప్టా కింద మోటార్లతో పైపులు అమర్చుకొని సుమారు రెండు నుంచి మూడు కిలో మీటర్ల దూరంలోని ఉన్న పంటలకు నీరు అందిస్తున్నారు. పారే మురుగు నీటిలో వివిధ వ్యర్థాలతో పాటు ఎక్కువగా సబ్బు నీరు పారుతుంటాయి. అయినా ఈ నీరే రైతులకు దిక్కైంది. ఈ నీటిని సైతం తమ తోటలకు పెట్టుకోవాలంటే తమ తోటలకు పెట్టుకోవాలంటూ రైతులు పోటీ పడుతున్నారు. మురుగు నీటి చప్టా కాడ పది మోటార్లు అమర్చారు. ఒక్కో రైతు రెండు నుంచి మూడు గంటలు చొప్పున నీటిని పొలాలకు మళ్లిస్తున్నారు. ఇలా సుమారు పది మంది దాకా రైతులు మురుగు నీటిని తమ పొలాలకు తడులుగా పెట్టుకుంటున్నారు.

పంటలు ఎండిపోతున్నాయి..

వెంకటరెడ్డి, రైతు, వై కొత్తపల్లి

ఈ ఏడాది రెండు ఎకరాల్లో బొప్పాయి, రెండెకరాల్లో మిర్చి వేశా.. రూ.5 లక్షల వరకు ఖర్చు చేశా. ఉన్న నాలుగు బోర్లలో నీరు అడుగంటి పోయింది. రూ.2.40 లక్షలతో రెండు కొత్త బోర్లు వెయ్యి అడుగులు వేసినా నీరు పడటం లేదు. పంటలు నిలువునా ఎండిపోతున్నాయి. చేసేది లేక యర్రగొండపాలెం డ్రైనేజీలో వచ్చే మురుగు నీటిని మోటార్లతో పైపుల ద్వారా తోటలకు మళ్లిస్తున్నాం.

రెండు ఎకరాల్లో బొప్పాయి సాగు చేశా..

గురువారెడ్డి, రైతు, వై.కొత్తపల్లి

ఈ ఏడాది రెండు ఎకరాల్లో బొప్పాయి తోటను సాగు చేశా.. ఉన్న బోర్లన్నీ ఎండిపోయాయి. దీంతో రూ.లక్ష ఖర్చు చేసి మరో బోరు వేశా.. చుక్క నీరు పడలేదు. గత్యంతరం లేక రెండు కిమీ దూరంలో ఉన్న తమ పొలానికి చప్టా కింద నీళ్లు పెట్టేందుకు రూ.20 వేలతో మోటారు, మరో రూ. 80 వేలతో పైపులు కొనుగోలు చేశా.. ఇలా రూ. లక్ష ఖర్చు పెట్టి తోటకు మురుగు నీరు తడిగా పెడుతున్నా.. అయితే ఇక్కడ కూడా పోటీ పెరగడంతో పొలం తడవడం గగనంగా మారుతోంది.